www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -102 శుక్రవారం 11 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# 42శాతం బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్

- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణం
- తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం



**హైదరాబాద్,జులై10:ప్రజావినికిడి:**తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి

మిగతా 2లో.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే

# కీలకపాత్ర

- ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
- మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్



**హైదరాబాద్,జులై10:ప్రజావినికిడి:** తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో

మిగతావి 2లో

## మరోమారు యశోదాలో చేరిన

# కెసిఆర్



**హైదరాబాద్,జులై10:ప్రజావినికిడి:**మాజీ సీ ఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో

మిగతావి 2లో

# కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

## ఒక్కో కుటుంబానికి 20 లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్




**హైదరాబాద్,జులై10:ప్రజావినికిడి:**హైదరా బాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణా లు కోల్పోవడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కు టుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఇంతమంది చనిపోతే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన

# మృతుల సంఖ్య

- మరో ముగ్గురి కోసం గాలింపు ముమ్మరం
- ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్



**గాంధీనగర్,జులై10:ప్రజావినికిడి:** ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా

మిగతావి 2లో




# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్



## కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరిక: మంత్రి

**హైదరాబాద్,జులై10:ప్రజావినికిడి:**

హైదరాబాద్ కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు- చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే

# అర్బన్ నక్సల్ అన్నారు

## - పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన




**హైదరాబాద్,జులై10:ప్రజావినికిడి:** ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటి నుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకో వాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో **మిగతాది 2లో...**

## రైల్వేలపై కేంద్రం

# కీలక నిర్ణయం

## 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం

- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ,జులై10:ప్రజావినికిడి:** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించ నుందని విశ్వాసం**మిగతా2లో...**

# కస్యూమర్ ఆక్ట్ పై విద్యార్థులకు అవగాహన



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** కస్యూమర్ ఆక్ట్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ద నేషనల్ కస్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో సేంట్ జాన్స్ హైస్కూల్, జ్యోతి మోడల్ హైస్కూల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా నేషనల్ చైర్మెన్ డాక్టర్ ఆర్.సాయి రమేష్ గౌడ్,తెలంగాణ స్టేట్ చైర్మెన్ సోమ రామ్మోహన్ గుప్తా మాట్లాడుతూ,ప్రతి వస్తువులను తీసుకున్నప్పుడు వాటి పై ఎంఆర్పీ రేట్లను పరిశీలించాలని సూచించారు.అలాగే వాటి ఎక్స్‌పైర్ డేట్ ను కూడా గమనించాలని అన్నారు.పెద్ద శాపులకు వెళ్లినప్పుడు ఏదైనా వస్తువులను కొన్నప్పుడు బిల్లలను తీసుకోవడం మరువకూడదన్నారు. అంతే కాకుండా వారు ఇచ్చే వారంటీ కార్డులను తీసుకోవాలన్నారు.ఆ సమయంలోపల ఏమైనా వస్తువులు పాడవుతే దుకాణదారుణకు తెలియ పరచాలన్నారు. అతను తీసుకొని ఎడల గాని డబ్బులను తిరిగి ఇవ్వకపోవడం గానీ జరుగుతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.వెంటనే అతని పై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ది నేషనల్ కన్స్యుమర్ రైట్స్ కమీషన్ ఆధ్వర్యంలో సీతాఫల్మండి డివిజన్ పరిధి లోని ఎస్టీ జాన్స్ హైస్కూల్ అదేవిధంగా జ్యోతి మోడల్ హై స్కూల్ ల లో కన్స్యుమర్ రైట్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో సౌతిండియా జాయింట్ సెక్రెటరీ జీ. స్రవంతి,సౌతిండియా కోఆర్డినేటర్ జీ.నిశాంత్ గౌడ్,తెలంగాణ స్టేట్ డెప్యూటీ చైర్మన్ డి. చంద్రశేఖర్,తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ చిగుమల మౌనిక, తెలంగాణ రాష్ట్ర సభ్యులు భార్గవి, కాచం రాము, సుధాకర్,అజయ్,క్రిష్ణ కుమారి,కుమార్ సాగర్, సత్యనారాయణ, సతీష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ సైబర్ వారియర్ కు రాచకొండ కమిషనర్ ప్రశంస..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**రాచకొండ కమిషనర్ జి.సుదీర్ బాబు తలపెట్టిన విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కోసం "సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహనా అదేవిధంగా అప్రమత్తత" గురించి ప్రతిరోజు ప్రజలు ఎక్కువగా గుమికూడి ఉన్న ప్రదేశాలలో ఎల్ బి నగర్ పోలీస్ వారు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండటం ద్వారా సైబర్ నేరస్తులు పన్నే వలలో పడకుండా ఏ విధంగా మనల్ని మనం కాపాడుకోవచ్చు అలాగే లోన్ యాప్ల సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే లింకులను తెరవడం ద్వారా మనకు జరిగే నష్టం, మనల్ని భయాందోళనకు గురిచేసి మన యొక్క బలహీనతలను ఏ విధంగా నేరస్తులు ఒక అవకాశం గా మలచుకుంటారో తెలియపరుస్తూ అద్భుతంగా అవగాహన కల్పిస్తున్న ఎల్బీనగర్ పోలీస్ వారిని రాచకొండ కమిషనర్ ప్రశంసించడం జరిగింది.ఇందులో భాగంగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ నందు నూతనంగా ఎంపికైన వైష్ణవి అనే మహిళా కానిస్టేబుల్ ని ఎల్బీనగర్ లోని తన క్యాంప్ కార్యాలయమునకు పిలిపించుకొని సిపి ఆమెకు రివార్డు అందజేయడం జరిగింది.అనురాగ్ యూనివర్సిటీలో బీటెక్ కంప్లీట్ చేసుకుని 2024 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా భర్తీ ఐ ఒక సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా మేము చేయగలం అని నిరూపిస్తున్నారు.

# ప్లాట్లు డిస్ట్రిబ్యూషన్ పారదర్శకముగా ఉండాలి..

## దళారులతో మోసపోవద్దు.. -సిపి జి.సుధీర్ బాబు..





**ప్రజావినికిడి,(ఇబ్రహీంపట్నం):** గురువారం రోజుజి.సుధీర్ బాబు ఐపీఎస్ సిపి రాచకొండ బెగరికంచ గ్రామంలోని ఏటీసీ సందర్శించడం జరిగింది.అక్కడ ఫార్మా సిటి రైతులకు డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ప్లాట్లను దానికి ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించి అధికారులతో మాట్లాడారు.హెల్ప్ డెస్క్ లను,గ్రీవిఎన్స్ కౌంటర్లను సిపి స్వయంగా పరిశీలించడమైనది. ఈ సంధర్భముగా సిపి మాట్లాడుతూ,ప్లాట్లు డిస్ట్రిబ్యూషన్ పారదర్శకముగా ఉండాలని, దళారులతో మోసపోవద్దు అని రైతులకు సూచించారు. ఎటువంటి గ్రీవెన్స్ వచ్చాయో కూడా రిజిస్టర్ను చెక్ చేసి ఏదైనా సమస్య వస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, దళారుల చేతిలో మోసపోకూడదని రైతులకు సూచనలు చేశారు.శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా గట్టి బందో బస్తు ఏర్పాటు చేశాం అని ఆయన తెలిపారు. అనంతరం కొంతమంది రైతులతో మాట్లాడి వారి యొక్క అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపి వెంట మహేశ్వరం డిసిపి శ్రీమతి సునీత రెడ్డి,అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు,హైద్రాబాద్ గ్రీన్ ఫార్మసిటీ ఇన్స్పెక్టర్ లిక్కి కృష్ణం రాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# శ్రీ అంజనాద్రి వీరాంజనేయ స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గురు పౌర్ణమి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల అంజనాద్రి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు ఘనంగా నిర్వహించబడినవి.భక్తుల తండోపతండాలుగా హాజరై,స్వామివారి మహిమలు తెలుసుకొని ఆశ్చర్యపోయారు. స్వామివారికి ముడుపులు చెల్లించి, తమ కోరికలు స్వామివారికి తెలియజేసారు.ఈ దేవాలయం షాద్ నగర్ పట్టణానికి అదృష్టంగా భావించబడుతుంది. భక్తి పారవశ్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఒక విశిష్ట అనుభూతినిపొందారు

ప్రతి మంగళవారం, శనివారం, అమావాస్య,పౌర్ణమి నాడు స్వామివారిని దర్శించుకొని ముడుపు కట్టడం,కోరికలు కోరుకోవడం అనేది ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతుంది.

# గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..







**ప్రజావినికిడి,(ఇబ్రహీంపట్నం):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొంగర గ్రామం మరియు మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆలయాన్ని సందర్శించిన మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గురువులు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేసే మహానుభావులు. వారి ఆశీస్సులతోనే మన ప్రయాణం సార్థకమవుతుంది, అని అన్నారు.తదుపరి,ఆమె అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై పొంగుతున్న డ్రైనేజీ

# పట్టించుకోని అధికారులు..

**-జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో పాదాచారుల, వాహనాదారుల ఇక్కట్లు..**

**-రహదారి సమస్యలపై స్పందన లేకపోతే ఇక కాలనీలో పరిస్థితి ఏమిటి..?**



**ప్రజావినికిడి, (తార్నాక):** సికింద్రాబాద్ నియోజకవర్గంలో సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. మున్సిపల్, జలమండలి,విద్యుత్ అధికారులు సమస్యల్ని గాలికి వదిలేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కోట్లు ఖర్చు చేస్తున్న అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అందుకోసమే ఎక్కడి సమస్యలు అక్కడనే వెక్కిరిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి నెలకొన్నదని స్థానిక కార్పొరేటర్లు పట్టించుకోకపోవడంతో అధికారులు మాకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. అందులో భాగంగా తార్నాక డివిజన్ పరిధిలోని చౌరస్తా వద్ద రహదారిపై డెక్కన్ హెూటల్ ముందు డ్రైనేజీ గత వారం రోజుల నుండి ఏరులై పారుతున్న జలమండలి అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలవారి మెయింటెనెన్స్ లో భాగంగా మ్యాన్ హెూల్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి అందులో ఉన్న మట్టి తీస్తే ఎక్కడ మ్యాన్ హెూల్స్ పొంగే పరిస్థితి ఉండదు కానీ అలా మెయింటెనెన్స్ చేయకుండానే సిబ్బంది అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రహదారిపై డ్రైనేజీ పొంగడంతో వాహనాదారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని నడవలేని పరిస్థితి నెలకొన్నదని దానితోపాటు విపరీతమైన దుర్గంధం రావడంతో ముక్కు మూసుకొని వెళుతున్న పరిస్థితి నెలకొన్నది. సరే వర్షాకాలం నిర్వహణ శూన్యం కావడంతో రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని దీనిపై స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసిన అసలు అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తార్నాక జలమండలి కార్యాలయంలో సిబ్బంది,ఇన్చార్జీలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమస్య వస్తే పట్టించుకోకుండా కాలక్షేపం చేయడం వాళ్లకు పరిపాటిగా మారింది.అదే ఎవరైనా మామూళ్లు ఇస్తే వాళ్ళ పనులు ఆగమేఘాల మీద సిబ్బంది చేయడంతో పాటు గతంలో అనేక అక్రమ డ్రైనేజీ కలెక్షన్లు,అక్రమ నీటి కలెక్షన్లు ఇచ్చిన ఘనత కూడా ఇక్కడ సిబ్బందికి ఉంది. ఇక్కడ సిబ్బంది గత కొంతకాలంగా ఇక్కడే పాతుకుపోవడంతో వాళ్ళ అవినీతి అంతా ఇంత కాదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి తార్నాక రహదారిపై పొంగుతున్న డ్రైనేజీ సమస్యను వెంటనే తీర్చాలని నెలవారి మెయింటెనెన్స్ సక్రమంగా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసుల పై చేస్తున్న ఆరోపణలు నిజమా..?

**అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు పోలీసులు బందోబస్తు ఇవ్వరా..?**

**అక్రమ నిర్మాణాలపై అధికారుల మాటలే వేరయా..**

**జిహెచ్ఎంసి,పోలీస్ శాఖ అధికారుల మధ్య సమన్వయం లేదా.?**

**పోలీసుల పేరు చెప్పి తప్పించుకుంటున్నారా లేకుంటే పోలీసులే సహకరిస్తా లేరా..?**

**బందోబస్తు ఇవ్వడం లేదంటూ నెలల కొద్ది కాలక్షేపం చేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు**

**పోలీసు శాఖలో సిబ్బంది,అధికారుల కొరత ఉందా.? అడగగానే బందోబస్తు ఎందుకు ఇవ్వరు.?**

**పోలీస్ స్టేషన్ లలో ఎస్ హెచ్ ఓ ల నిర్లక్ష్యమా.?**

**కమిషనర్ దృష్టి సారించేనా.?**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని అక్రమ నిర్మాణాలకు కూల్చివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.హైకోర్టు ఆదేశాలను కూడా మున్సిపల్ శాఖ కమిషనర్ ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలకు కొదవలేదని ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు లోకల్ నాయకుల అండదండలతో టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసినది ముట్ట చెప్పి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కోర్టులో కేసు వేసి అక్రమ నిర్మాణాలను తొలగించమని కోర్టు ఆదేశం జారీ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులకు పోలీసు అధికారులు సహకరించడం లేదని అడగగానే బందోబస్తు ఇవ్వకుండా నెలల కొద్ది కాలక్షేపం చేస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆరోపణలు చేయడం నిజమా.? మరి దీనిపై పోలీసు శాఖ ఉన్నత అధికారులు ఎందుకు స్పందించడం లేదు.గ్రేటర్ హైదరాబాదులో ఏ కార్యక్రమం జరిగిన బందోబస్తుతో పోలీసులు బలగాలు కనిపిస్తాయని కానీ హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయడంలో జిహెచ్ఎంసి అధికారులు, పోలీసులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అర్థం కాని పరిస్థితి. అక్రమ నిర్మాణాలను కూల్చివేతలకు జిహెచ్ఎంసి అధికారులు పోలీసుల పేరు చెప్పి తప్పించుకుంటున్నారా లేక నిజానికి పోలీసులు బందోబస్తు ఇవ్వకుండా జిహెచ్ఎంసి అధికారులకు సహకరించడం లేదా అన్నది అయోమయంగా మారింది. కూల్చివేతలకు బందోబస్తు ఇవ్వద్దని పోలీసులపై రాజకీయ నాయకుల ఒత్తిళ్లు కారణమా.? పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన జోనల్ కమిషనర్లు డిప్యూటీ కమిషనర్లు పట్టించుకోవడంలేదని వీళ్ళ నిర్లక్ష్యంతోనే జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయి. పోలీసులు సహకరించడం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది చెప్పడం విడ్డూరంగా ఉందని,గ్రేటర్ హైదరాబాదులో పోలీసులకు కొదవలేదని ఎక్కడ అన్యాయం అక్రమం జరిగినా పోలీసులు వాటిపై చర్యలు తీసుకోవడంలో ముందుంటున్నారు అలాంటిది అక్రమ నిర్మాణాలకుల్చివేతకు నలుగురు సిబ్బందిని ఇవ్వడం లేదన్న ఆరోపణలు ఎంతవరకు సమంజసము పోలీసు బాసులకే తెలియాలి. గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు ముట్ట చెప్పడంతో అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు కాలయాపన చేస్తున్నారని, ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తే పోలీస్ సిబ్బంది మాకు సహకరిస్తాలేరని బందోబస్తు ఇవ్వడం లేదని ఉన్నత అధికారులకు తెలిపినప్పుడు ఉన్నత అధికారులు పోలీసు శాఖ ఉన్నత అధికారుల దృష్టికి ఎందుకు తీసుకుపోవడం లేదు. అలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారులకు ప్రమోషన్లను ఇవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లక్షలలో ప్రభుత్వం ఇచ్చే జీతాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు సరిపోవటం లేదా.? టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక్కొక్క చైన్ మెన్ కోట్లకు పడగలేతారు అనడంలో అతిశయోక్తి లేదు.అక్రమ నిర్మాణాల వసూళ్ల కోసం టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వచ్చిన అలాంటి వారిపై జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వమిచ్చే జీతాల కంటే అక్రమ నిర్మాణదారులు ఇచ్చే సంపదే టౌన్ ప్లానింగ్ అధికారులకు, సిబ్బందికి కోట్లల్లో ఉండడంతో అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని అక్రమ నిర్మాణదారుల వద్ద తీసుకున్న సొమ్ముకు కాపలాగా ఉండడానికే అక్రమ నిర్మాణాలను కూల్చకుండా కాపాడుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎస్ హెచ్ ఓ లు సహకరించడం లేదని తెలుపుతున్నారని, పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణదారులు బిల్డర్లు ఇచ్చే సొమ్ముతో టౌన్ ప్లానింగ్ అధికారులు కోట్లు సంపాదిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వమిచ్చే జీతాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే అధికారులపై ఏసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## అక్రమ నిర్మాణాల పై కోర్టు కేసులు ఉంటే

# జిహెచ్ఎంసి అధికారులు బోర్డు పెట్టరా..?

- ➤అక్రమంగా కోర్టు స్టేలు తెచ్చుకున్న నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..
- ➤మామూళ్ల కోసం అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న కిందిస్థాయి సిబ్బంది..
- ➤గ్రేటర్ హైదరాబాదులో లెక్కలేనన్ని అక్రమ నిర్మాణాలు కోర్టు కేసులతో..
- ➤స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల అవినీతి అక్రమాలకు దందాగా మారిన జిహెచ్ఎంసి..
- ➤జిహెచ్ఎంసి అధికారుల కనుసైగల్లోనే కోర్టు కేసుల అక్రమ నిర్మాణాలు..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ముందస్తుగా అక్రమ నిర్మాణదారులు కాంట్రాక్టర్ల కు కోర్టులో కేసులు వేసి స్టేట్ తీసుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టమని చెబుతూ అండగా నిలుస్తున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారులు ఎవరైనా ఆ నిర్మాణం వద్దకు వెళ్తే ఏ నిర్మాణం కోర్టు కేసులో ఉంది మాకు ఎలాంటి అధికారం లేదు ఏదైనా ఉంటే కోర్టులో తేల్చుకోండి అని సమాధానం చెప్పడం మిస్మయాన్ని కలిగిస్తోంది.మరి కోర్టు కేసులు ఉన్న భవనం ముందు కోర్టు కేసు నంబర్ వేసి ఎందుకు సూచిక బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోరా.? జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు ఎందుకు వత్తాసు పలుకుతున్నారు కేవలం లంచాల కోసమేనా.? కోర్టులో కేసు వేశామని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై జిహెచ్ఎంసి అధికారులకు ఎలాంటి అధికారం లేదా.? అలాంటప్పుడు కోర్టులకు ఎందుకు పారవైజ్ రిపోర్ట్ పంపకుండా నిర్లక్ష్యం చేస్తూ అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారు అంటే వాళ్లకు లంచాలకు అమ్ముడుపోయారా.? అందుకోసమేనా కోర్టు స్టే ఉన్న భవనాల వద్ద ఫ్లెక్సీతో సూచిక బోర్డు పై కోర్టు కేసు నంబర్ వేసి అంటించాలి లంచాలు తీసుకున్నందుకు సూచిక బోర్డు ఏర్పాటు చేయడం లేదా అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### టౌన్ ప్లానింగ్ ఏసీపీ కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు..

అక్రమ నిర్మాణదారులు కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకుని అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా చేపడుతున్న బిల్డింగ్ ల వద్ద టౌన్ ప్లానింగ్ జిహెచ్ఎంసి అధికారులు ఈ నిర్మాణం కోర్టు కేసులో ఉన్నది ఈ భవనానికి ఇన్ని అంతస్తులకు అనుమతి ఉంది ఇన్ని అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నారు దీనిని ఎవరు కొనవద్దని జిహెచ్ఎంసి అధికారులు అక్కడ బోర్డు ఎందుకు పెట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కోర్టు కేసులో కేసు వేసినంత మాత్రాన అక్రమ నిర్మాణం చేపట్టవచ్చా.? కోర్టులో కేసు వేసిన తర్వాత అక్రమ నిర్మాణం చేపట్టవద్దని అక్రమ నిర్మాణదారులకు బిల్డర్లకు తెలియదా.? అంటే కోర్టు కె తప్పుడు సమాచారం ఇచ్చి కోర్టు నే తప్పుదోవ పట్టించేంత అవినీతి కి తెగబడ్డారా.? గ్రేటర్ హైదరాబాదులో గల్లీకో అక్రమ నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆ నిర్మాణాలు కనబడడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు చైన్ మాన్లు సలహాలు ఇస్తూ వారి సర్కిల్ పరిధిలో కోర్టు స్టేలు తీసుకువచ్చే న్యాయవాదులను పరిచయం చేస్తూ కమిషన్లు దండుకుంటున్నారు. మాకు కావాల్సింది ముట్ట చెబితే మీ నిర్మాణాల వద్దకు అధికారులు ఎవరు రాకుండా మేము చూసుకుంటామని, ఒకవేళ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాల వద్దకు వచ్చిన ఉపాయం మేము చెప్తామని, అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ కిందిస్థాయి సిబ్బంది ఉచిత సలహాలు ఇస్తున్నారని, ఎన్నో సంవత్సరాల నుంచి టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మాన్లు ఒకే దగ్గర పాతుకుపోయి పని చేయడంతో అక్కడ పనిచేసే టౌన్ ప్లానింగ్ ఏసిపి,టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ కంటే అక్కడ పనిచేసే చైన్ మెన్ కె డిమాండ్ ఎక్కువ,టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీ గదులు వదిలి క్షేత్రస్థాయిలో ఎక్కడ పర్యటించరని చైన్ మెన్ లు పర్యటించి ఎక్కడ అక్రమ నిర్మాణం జరుగుతున్నదో అధికారులకు తెలుపుతారని అక్రమ నిర్మాణం చేపట్టే వారిని తమ కార్యాలయానికి పిలిపించుకొని తమకు కావలసింది మాట్లాడుకుని

పంపిస్తున్నారని,దాని తర్వాత అంతా చైన్ మాన్ లా కనుసైగల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ లో చైన్ మెన్ లను వేరే చోటికి మార్చాలని ప్రజల డిమాండ్ చేస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్ పట్టించుకోకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా మారింది.

### అక్రమ నిర్మాణాలపై చర్యలు మరిచిన జోనల్ కమిషనర్లు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్లు,జోనల్ కమిషనర్లు ఉన్నతాధికారులు వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపిన నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారని, టౌన్ ప్లానింగ్ అధికారులే అక్రమ నిర్మాణదారులకు కోర్టులో కేసు వేసుకోమని దాని తర్వాత ఏదైనా ఉంటే మేము చూసుకుంటామని అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారు.కోర్టు కేసులో కేసులు ఉన్న అక్రమ నిర్మాణాల వద్ద టౌన్ ప్లానింగ్ అధికారులు బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ నిర్మాణం కోర్టు కేసులో ఉన్నదని అక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు బోర్డు ఏర్పాటు చేస్తే ఆ నిర్మాణం వైపు ఎవరూ కూడా కన్నెత్తి చూడరని,కొంతమంది కాంట్రాక్టర్లు కోర్టులో కేసు ఉన్న నిర్మాణాలు చేపట్టిన తర్వాత వేరే వారికి అమ్మి వేయడం జరుగుతుందని దానితో కొన్న ప్రజలు అయోమయ పరిస్థితిలో పడుతున్నారు. కోర్టులో కేసులు ఉన్నా ఇంటికి వాటర్ కనెక్షన్, విద్యుత్ మీటర్లు, అధికారులు ఎలా ఇస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### అవినీతి అక్రమాలపై స్పందించని ముఖ్యమంత్రి రేవంత్..

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక గ్రేటర్ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలకు అధికారుల వత్తాసుపలకొద్దని, ఎంతటి వారైనా సరే అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపిన టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం చేపట్టే వారిని ప్రోత్సహించవద్దని అధికారులకు తెలిపిన అధికారుల తీరు మాత్రం మారడం లేదు. జిహెచ్ఎంసి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కర్ణన్ గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాల పై ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి.

---

## వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని తండ్రిని చంపేసి..

# ప్రియుడితో సెకండ్ షో సినిమాకు వెళ్లిన కూతురు..

### ప్రియుడు,తల్లితో కలిసి కన్న తండ్రిని చంపిన కూతురు..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**కవాడిగూడ ముగ్గుల బస్తీకి చెందిన వడ్లూరి లింగం(45) అనే వ్యక్తి ఒక అపార్టుమెంటులో వాచ్మెన్ గా పనిచేస్తుండగా, జీహెచ్ఎంసీలో స్వీపర్ గా పనిచేస్తున్న అతని భార్య శారద(40) వారి కూతురు మనీషా(25)కి వివాహం జరగగా, జావీద్(24) అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని ఆమెను వదిలేసిన భర్త దీంతో మౌలాలిలోని అద్దె ఇంట్లో ప్రియుడితో కలిసి ఉంటున్న మనీషాకూతురు వేరే వాళ్లతో కలిసి ఉండడం నచ్చక తరచూ మనీషాతో గొడవ పడుతున్న తండ్రిపై కోపం పెంచుకున్న మనీషాతన భర్త తనను కూడా అనుమానిస్తూ వేధిస్తున్నాడని కూతురుకి తెలిపిన మనీషా తల్లి శారద దీంతో ఎలాగైనా తండ్రి అడ్డును తొలిగించుకోవాలని,




అతన్ని హత్య చేయాలని నిర్ణయించుకున్న మనీషా ఈ నెల 5వ తేదీన మనీషా ఇచ్చిన నిద్ర మాత్రలు కల్లులో కలిపి భర్తకు ఇచ్చిన శారదఅపస్మారక స్థితిలోకి వెళ్లిన తరువాత లింగం మొహంపై దిండు పెట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపేసిన కూతురు మనీషా,ఆమె ప్రియుడు జావీద్,తల్లి శారదహత్య అనంతరం ప్రియుడితో కలిసి సెకండ్ షో సినిమాకు వెళ్లి సినిమా పూర్తయ్యాక తండ్రి శవాన్ని ఘట్కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామ చెరువులో పడేసిన మనీషా.. 7వ తేదీన చెరువులో మృతదేహం ఉందని సమాచారం అందుకొని, ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులుమృతదేహం లింగం అనే వ్యక్తిది అని గుర్తించి, కుటుంబసభ్యులను విచారించగా,వారి సమాధానాల పట్ల అనుమానంతో సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు..సీసీ కెమెరాల ఆధారంగా కూతురే హత్య చేసిందని నిర్ధారించి,ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు..వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే తండ్రిని చంపినట్టు విచారణలో అంగీకరించిన మనీషా.

---

## దేశంలో ఫిలిం మేకర్ల కోసం

# స్క్రీన్ అకాడెమీ ఆవిష్కరించిన స్క్రీన్

**ప్రజావినికిడి,(హైదరాబాద్):జూలై** 10,భారతీయ సినిమా రంగంలో వర్ధమాన గొంతుకలకు ప్రోత్సాహం కల్పించే దిశగా లాభాపేక్షరహితమైన స్క్రీన్ అకాడెమీని ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ అలాగే స్క్రీన్ ఆవిష్కరించాయి.ఈ అకాడెమీకి లోధా ఫౌండేషన్ యొక్క ఫౌండింగ్ ప్యాట్రన్ అభిషేక్ లోధా దీనికి ఉదారంగా తోడ్పాటు అందించారు.ఎఫ్టీఐఐ (పుణె),ఎస్ఆర్ఎఫ్టీఐ (కోల్‌కతా),విజ్లింగ్ ఉడ్స్ (ముంబై)లాంటి ప్రతిష్టాత్మక సంస్థలకు చెందిన ప్రతిభావంతులైన ఫిలిం విద్యార్థులకు, ముఖ్యంగా ఆర్థికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న వారికి, ఈ అకాడెమీ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఫెలోషిప్‌లను అందిస్తుంది. పరిశ్రమలో సీనియర్లు, ప్రతిష్టాత్మకమైన కాన్ మరియు ఆస్కార్ వంటి పురస్కారాల గ్రహీతలైన గునీత్ మోంగా,పాయల్ కపాడియా,రసూల్ పోకుట్టి తదితరులు విద్యార్థులకు మాస్టర్‌క్లాస్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, ప్రొఫెషనల్ గైడెన్స్ ద్వారా తోడ్పాటు అందిస్తారు.

**అకాడెమీ ప్రత్యేకతలు:**
టాప్ ఫిలిం విద్యార్థులకు వార్షికంగా ఫుల్లీ-ఫండెడ్ ఫెలోషిప్‌లు. భారతదేశపు దిగ్గజ ఫిలిం స్కూల్స్‌తో భాగస్వామ్యం.ప్రముఖ ఫిలిం ప్రొఫెషనల్స్‌తో



మెంటార్‌షిప్,స్క్రీన్ అవార్డ్స్‌ను కూడా పర్యవేక్షించడం, పటిష్టపర్చడం. అవార్డుల మదింపు ప్రక్రియ సముచితంగా, విశ్వసనీయంగా ఉండేలా రెసిడెంట్ క్రిటిక్స్ ప్యానెల్ ఏర్పాటు.మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్,ఫిలిం ఇనిస్టిట్యూట్లకు చెందిన పలువురు ప్రముఖులు, అకాడెమీ ఏర్పాటును స్వాగతించారు. "ముంబైతో సినీ పరిశ్రమకు అవినాభావ సంబంధం ఉంది.ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఏర్పాటు చేసిన స్క్రీన్ అకాడెమీతో భారతీయ సినీ పరిశ్రమకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నాను"అని ఫడ్నవీస్ తెలిపారు. "వినోదం,సాంస్కృతిక రంగాల్లో శ్రేష్ఠతను సాధించే దిశగా స్క్రీన్ అకాడెమీ ఒక కీలక ముందడుగు. ప్రతిభావంతులకు ఆర్థికంగానే కాకుండా అన్ని రకాలుగా తోడ్పాటు అందించగలిగే వ్యవస్థను మేము తీర్చిదిద్దుతున్నాం" అని ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ అనంత్ గోయెంకా పేర్కొన్నారు."2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఎదగడంలో తోడ్పాటు అందించేందుకు లోధా ఫౌండేషన్ కట్టుబడి ఉంది.స్క్రీన్ అకాడెమీతో జట్టు కట్టడం మాకు సంతోషకరమైన విషయం" అని అభిషేక్ లోధా తెలిపారు.

---

## అనుమతిలేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..

### -గంట శ్రవణ్ కుమార్..



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):జూలై 10,**
రంగారెడ్డి జిల్లాలో అనుమతుల్లేకుండా కొనసాగుతున్న కొన్ని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా డిఐఈఓ కు తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు గంట శ్రవణ్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు.అంతే కాకుండ కొన్ని ప్రైవేట్ కళాశాల సంబంధిత అధికారుల అనుమతి లేకుండానే విద్యాసంస్థను నిర్వహిస్తుండడంతో పాటు,విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు కూడా అదే కాలేజీ లోపలే అమ్ముతూ వ్యాపార కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆరోపించారు.ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు పేర్కొన్నారు.అసభ్య కార్యకలాపాలకు పాల్పడే విద్యార్థుల పట్ల కళాశాల యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇలాంటి విషయాలు వారి భవిష్యత్ పై తీవ్రంగా ప్రభావం చూపుతోందని వారు పేర్కొన్నారు.ఈ విషయాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఎన్క్యా కు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి,విద్యా వ్యవస్థ ప్రతిష్టను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం అలాంటి విద్యాసంస్థలపై విచారణ జరిపి, అవసరమైన నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు ఉపాధి అందించడమే జేసీఐ లక్ష్యం..







**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జులై 10,** పేద మహిళలను గుర్తించి వారికి ఉపాధి కల్పించడం కొరకు జేసిఐ ఆధ్వర్యంలో కొత్తపేటలో ఉన్నతి ఆత్రేయ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు తోపుడు బండ్లు అందజేశారు.నిరుపేదలకు ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని జెసిఐ రాష్ట్ర అధ్యక్షులు అక్షయ్ సాదు అన్నారు.జేసీఐ ఆత్రేయ సభ్యులందరి సహాయంతో రెండున్నర లక్షల రూపాయలతో కుట్టు మిషన్లు,తోపుడు బండ్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి జెసిఐ జాతీయ అధ్యక్షుడు అంకుర్ జున్ జున్ వాలా,ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండవా..?

➤కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్,ఏసీబీ డ్యూటీ మరిచారా.?

➤అక్రమ నిర్మాణాలపై చర్యలకు లంచాలు అడ్డు వస్తున్నాయా.?

➤జిహెచ్ఎంసి నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్న

➤కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి కృష్ణమోహన్..

➤అక్రమ నిర్మాణాలకు అండగా కాప్రా సర్కిల్ ఏసిపి.. సిబ్బంది..

➤లంచాలకు నిలయంగా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం..





**ప్రజావినికిడి,(నాచారం):**
కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. స్థానిక నాయకుల పేరు చెప్పి అక్రమ నిర్మాణాలను జోరుగా చేస్తున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారులు సిబ్బంది ఏకమై అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కేవలం నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా అక్రమ నిర్మాణదారులతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని సిబ్బంది అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికుల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాచారం,మల్లాపూర్, మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముందుగానే అక్రమ నిర్మాణదారులతో సెటిల్మెంట్ చేసుకొని రెండు నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా మౌనంగా ఉండడం అధికారుల అవినీతిని బహిర్గతం చేస్తున్న ఉన్నత అధికారులు నిమ్మకు నేరేతనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాచారం డివిజన్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని ఒకసారి ఏసిపి సెలవుల్లో వెళితే ఏసీపి రాగానే సెక్షన్ ఆఫీసర్ సెలవుల్లో వెళ్లడం చైన్ మెన్ లు ఏరియాలు మారడం అసలు నోటీసులు ఇచ్చారో లేరో అన్నది కూడా స్పష్టంగా చెప్పలేని దుస్థితిలో కాప్రా సర్కిల్ పాలన సాగుతోంది. ఇలాంటి అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించవలసిన జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ అసలు పట్టించుకోవడంలేదని ఇప్పుడు నోడల్ అధికారిగా డిప్యూటీ కమిషనర్లు ఉండి కూడా అక్రమ నిర్మాణాలను కూల్చి వేయకుండా వాటికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ కోట్లు సంపాదిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తే భారీ స్థాయిలో అవినీతికి కట్టడి చేయవచ్చునని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. నాచారం డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో పక్కింటి నెంబర్ 4%-7-%15/3/ఎ లో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ దుకాణాలు ఏర్పాటు చేస్తూ అక్రమ అంతస్తులు నిర్మించిన నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా అధికారులు మేనేజ్ చేయడం వెనక లంచాలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన డిప్యూటీ కమిషనర్ జగన్ స్పందించి ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### జిహెచ్ఎంసిలో అధికారులు లంచాలకే పరిమితమయ్యారా.?

జిహెచ్ఎంసిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ప్రభుత్వాన్ని నియమ నిబంధనలను పక్కనపెట్టి కేవలం లంచాలకే పరిమితమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి సర్కార్ లో పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా లంచాలు తీసుకొని ప్రభుత్వ నిబంధనలు అమ్ముతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం ఉండి కూడా వ్యర్థంగా మారిందని విజిలెన్స్ అధికారులు అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించే అధికారులతో చేతులు కలిపి అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు జోరుగా ఉన్నాయి.ఇప్పటికైన ముఖ్యమంత్రి స్పందించి జిహెచ్ఎంసిలో భారీగా జరుగుతున్న అవినీతి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి..



**ప్రజావినికిడి,(సంగారెడ్డి):**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా 10 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన అదేవిధంగా 11 లక్షల రూపాయలతో పుట్టుగూడలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి ప్రారంభించారు. పటాన్చెరు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కేటాయిస్తున్నట్టు చెప్పారు.ప్రతి గ్రామంలోని కనుమరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో సి సి రోడ్లు నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు.

## విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం అప్రమత్తమైన డ్రైవర్



**ప్రజావినికిడి,(అమీన్పూర్):**
అమీన్పూర్ మున్సిపాలిటీలో ఘోర ప్రమాదం తప్పింది. కృష్ణారెడ్డిపేటలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు చెందిన బస్సులో పిల్లలను ఎక్కించుకుంటుండగా కింద నుండి స్పార్క్ రావడంతో మంటలు చెల్లరేగాయి ఘటనను గమనించిన డ్రైవర్ వెంటనే స్పందించి పిల్లలను క్షేమంగా దించేశాడు బస్సు కొంత భాగం దగ్ధం అవ్వగా ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా హుటాహుటిన అక్కడికి చేరుకొని ఫైర్స్ సిబ్బంది ఇంజన్ మంటలను హర్పి వేయడం జరిగింది. పిల్లలకు ఎలాంటి ప్రమాదం జరగలేదని డ్రైవర్ తెలిపారు.

## గురు పౌర్ణమి సందర్భంగా పూజారులను సన్మానించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి..





**ప్రజావినికిడి,(పటాన్చెరు):**గురు పౌర్ణమి సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం సాయి నగర్ కాలనీలోని స్థానిక పంచముఖ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి గురువారం ప్రత్యక్ష పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి గోదావరి తో కలిసి పూజారులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూజారులకు మొక్కలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

:పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఘట్ కేసర్):**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో పునర్నిర్మాణం జరుగుతున్న రేణుకా ఎల్లమ్మ ,పోచమ్మ దేవాలయంలో పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం కోసం స్టీల్ దాతలైన బోయపల్లి సత్తిరెడ్డి, బోయపల్లి కొండల్ రెడ్డి,బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి లను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాజీవ్ గృహకల్ప కాలనీ వాసులు అమ్మవార్ల ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బద్దం యాదగిరిరెడ్డి, జితేందర్ నాయక్, కెఎం రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్ కు కృతజ్ఞతలు వెల్లువ..!



**ప్రజావినికిడి,(హయత్ నగర్):** హయత్ నగర్ డివిజన్లోని పద్మాలయ కాలనీ మరియు శ్రీ సిద్ధి వినాయక కాలనీలో నూతన భూగర్భ డ్రైనేజ్ అలాగే సిసి రోడ్ల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సమక్షంలో కాలనీవాసులు వారి నివాసంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి సత్యనారాయణ, పద్మాలయ అదేవిధంగా శ్రీ సిద్ధి వినాయక కాలనీ అధ్యక్షులు నరసింహులు, నాగేశ్వరరావు,ఇరు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు రమణ,రాంబాబు, వీరేష్,మహేందర్ రెడ్డి, చారి,శ్రీనివాస్, అమిత్,శేఖర్, రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి,వి. శంకర్,జి. శంకర్,బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజలందరిపై గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలి

: టీం రేవంతన్న రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి.. శ్రీకాంత్ రెడ్డి..

అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో రేణుకా ఎల్లమ్మ , పోచమ్మ దేవాలయ స్లాబ్ పనులు ప్రారంభించిన సింగిరెడ్డి..





**ప్రజావినికిడి,(ఘట్ కేసర్):** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో రేణుకా ఎల్లమ్మ , పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా స్లాబ్ వేసేందుకు కాంక్రీట్ వేసే పనులకు స్లాబ్ దాత,టీం రేవంతన్న రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరి కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉండే రాజీవ్ గృహకల్ప కాలనీలో గ్రామ పెద్దలు, యువకులు ముందుకు వచ్చి గ్రామ దేవతలైన రేణుకా ఎల్లమ్మ , పోచమ్మ ల ఆలయం పునర్నిర్మాణం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. రాబోయే కాలంలో గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా గ్రామ దేవతలను మొక్కుకున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామల సందీప్ రెడ్డి,బిజెపి నాయకులు నానావత్ బిక్కునాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకిటి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫరూక్ నగర్ మండలంలోని బిఎల్ఓ లందరికీ ఎలక్షన్ సంబంధించిన అంశాలపై ట్రైనింగ్..

ఆర్డీవో ఎన్ ఆర్ సరిత ఆధ్వర్యంలో ట్రైనింగ్ కార్యక్రమం.. - స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి కార్యక్రమానికి హాజరు..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):జులై 10,**
ఫరూక్ నగర్ మండలంలోని బిఎల్ఓ లందరికీ ఎలక్షన్ సంబంధించిన అంశాలు వివరించుట గాను ట్రైనింగ్ తీసుకోవడం జరిగింది . ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఓటరు నమోదు సంబంధించిన అంశాలు ఓటరు జాబితాలో తప్పుల సవరణ మరియు ఓటరు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తన ఓటు మార్చుకునే దానికి అలాగే ఓటర్లు జాబితాలోని లేనివారిని గుర్తించి తొలగించుటకు సంబంధించిన వివిధ విషయాలు వాళ్లకి ట్రైనింగ్ లో చెప్పడం జరిగింది. ఇట్టి ట్రైనింగ్ కార్యక్రమానికి షాద్ నగర్ ఆర్ డి ఓ ఎన్ఆర్ సరిత,స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్, డిఎల్ఎంటి ఇమాన్యుల్,ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ బాలవర్ధన్,డిప్యూటీ తాసిల్దార్ ఆనంద్ సింగ్,రోజా,ఢిల్లీ ట్రైనర్ పోలే నరేందర్ సూపర్వైజర్లు బిఎల్ఓ మండల స్టాఫ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## సిపిఐ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి డి రాజాను సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన

# శంషాబాద్ సిపిఐ నాయకులు..



**ప్రజావినికిడి,(శంషాబాద్):** భారత కమ్యూనిస్టు పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి డి రాజా ని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దున్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి ఈరోజు సిపిఐ రాష్ట్ర కార్యాలయం పునర్ నిర్మాణ ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా డి.రాజా ని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శంషాబాద్ మండల రాజకీయ పరిస్థితులను వారికి వివరించడం జరిగింది.

# ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలి..

**ప్రజావినికిడి,(జగిత్యాల):**

గురువారం రోజు తెలంగాణ ఆచార జాతుల మహిళా క్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత ని తన చాంబర్లో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలోని పోచమ్మ గల్లీలోని పోచమ్మల పెద్దమ్మలవాన్ల ప్రజలకు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గురించి అనగా ఇల్లులు లేకపోవడం నేటికీ డేరలకింద జీవిస్తున్నారు.కాబట్టి ప్రభుత్వం పోరంబోకు భూమిలో 18 కుటుంబాలు నివసిస్తున్నారు ఈ కుటుంబాలకు వెంటనే ఇంటి స్థలం పట్టాలు కలెక్టర్ ద్వారా పెంచడానికి సహకరించాలని మనవి చేయగా బీసీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ జి సునీత మానవతా దృక్పథంతో స్పందించి జిల్లా అదనపు కలెక్టర్ వద్దకు తీసుకెళ్లారు. తప్పకుండా తనవంతుగా ఒక రిపోర్టు



కూడా కలెక్టర్ కు సమర్పిస్తానని మా పోచమ్మల పెద్దమ్మల ప్రజలకు మాట ఇచ్చారు.తప్పకుండా ప్రతి పిల్లవాడిని చదివించాలని మా ప్రజలకు సూచన చేశారు.ఈ



కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రావుల మారెన్న రావుల ఎర్రయ్య డి బురయ్య డి లక్ష్మి ఆర్ చిన్న పోచయ్య ఆర్ పెద్ద దుర్గయ్య డి రాజు డిపోచమ్మ పాల్గొన్నారు.

# ప్రత్యేక చట్టాలు కావాలి..

### రాఘవేందర్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పాత్రికేయులపై దాడులు క్రమంగా పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని టీ డబ్ల్యూ జె ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాయకుల ఉన్నతి కోసం పాత్రికేయులు పనిచేస్తున్నారని, ప్రజల సమస్యలు నిత్యం తెలుసుకొని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. పాత్రికేయులకు న్యాయం చేసే దిశగా నాయకులు చర్యలు చేపట్టాలని ఆయన సభాముఖంగా కోరారు.

## తెలంగాణ వచ్చాక జర్నలిస్టులపై రౌడీ షీట్ పెట్టారు : జర్నలిస్ట్ కాజా పాషా

**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**



తెలంగాణ వచ్చాక అందరి జీవితాలు బాగుపడతాయి అన్నారు.. ముఖ్యంగా పాత్రికేయులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కానీ అటు ఉద్యమంలోనూ, ఇటు అక్షరాభ్యంలోనూ పోరాడిన మాకు కేసులే మిగిలాయి. తెలంగాణ వచ్చాక తొలి రౌడీషీటర్ గా కేసు నమోదు కాబడింది నాపైనే. ఇలాంటి వ్యవస్థలో ప్రశ్నించాలంటేనే భయమేస్తుంది.. ఇలాంటి ప్రపంచంలో ఉన్నామా..? అనిపిస్తుంది. ఈమధ్య ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రెస్ మీట్ లో ఆయన చెప్పిన విషయాన్ని రాసినందుకు నాకు 50 లక్షలు ఇవ్వాలంటూ నోటీసులు పంపారు. కానీ ఒకటి మాత్రం వాస్తవం.. మీడియాతో పెట్టుకున్న వాళ్ళ ఎవరు ఇప్పటిదాకా బాగుపడలేదు.ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొన్నాం వాటిని న్యాయపోరాటం ద్వారా పరిష్కరించుకున్నాం. ఈ తాటాకు చప్పులకు భయపడేది లేదు అద్దాలమేడలో ఉండి రాళ్లు విసిరితే అవతల వాళ్ళకి కూడా అదే గతి పడుతుందని కెపి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఒక సమయం వస్తుందని మీడియాతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో కాలమే నిర్ణయిస్తుందని హెచ్చరించారు. మీడియాను బెదిరిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కి ఒకటే చెబుతున్నాను మీడియా జోలికి వస్తే ఊరుకునేది లేదు. మీరు ఎన్ని కుట్రలు చేసినా న్ని కేసులు వేసిన తగ్గేదేలే అన్నారు.

## నామినేటెడ్ పదవి అభ్యర్థన పత్రాన్ని అందజేత..



**ప్రజావినికిడి,(మహేశ్వరం):** మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె ఎల్ ఆర్ ఆదేశాలతో గురువారంరోజు గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవి గురించి అభ్యర్థన పత్రాన్ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీల ఇన్చార్జ్ శివసేన రెడ్డి అందచేయడం జరిగింది. విద్యా,ఆర్థిక, సామజిక,పార్టీ క్రమశిక్షణ కలిగిన మాదిగ కులానికి చెందిన నాకు ప్రభుత్వంలో నామినేటెడ్ పదవి ఇవ్వాలని వారికి మనవి చేయడం జరిగింది.

## సాయి బాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



**ప్రజావినికిడి,(నాగోల్):** గురువారం రోజు గురు పూర్ణిమ సందర్భంగా శ్రీ సాయి బాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వారితోపాటు గుడి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొనడం జరిగింది.కార్పొరేటర్ మాట్లాడుతూ,గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవా మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః అందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## టాలీవుడ్ సెలబ్రిటీలపై సజ్జనార్ ఫైర్..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**



బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన టాలీవుడ్ సెలబ్రిటీలపై ఆర్టీసి ఎండి సజ్జనార్ ఫైర్ అయ్యారు. ‘యువత బంగారు భవిష్యత్తును ఛిద్రం చేస్తున్న వీళ్లా సెలబ్రిటీలు? మంచి పనులు చేసి యూత్కు ఆదర్శంగా ఉండాల్సిన మీరు..బెట్టింగ్ యాప్ల ప్రమోట్ చేసి యువత మరణాలకు కారణమయ్యారు. మీరు బెట్టింగ్ ప్రోత్సహించడం వల్లే యువత బంధాలు, బంధుత్వాలు మరిచిపోయారు. కాసులకు కక్కుర్తి పడే మీ ధోరణి సరైనది కాదు అంటూ ఎక్స్లో ట్వీట్ చేశారు.

## దిల్ సుఖ్ నగర్ లోని సాయిబాబా మందిరం లో ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి.. ప్రత్యేక పూజలు..





**ప్రజావినికిడి,(దిల్ సుఖ్ నగర్):** గురుపౌర్ణమి సందర్భంగా గురువారం రోజు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దిల్ సుఖ్ నగర్ లోని సాయిబాబా మందిరం నందు జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతోనే ఒవైసీ ఫాతిమా కాలేజీ కూల్చడంలేదు..

### ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న ఒవైసీ ఫాతిమా కాలేజీపై క్లారిటీ ఇచ్చిన హైడ్రా...



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** మానవతా దృక్పథంతోనే ఒవైసీ ఫాతిమా కాలేజీ కూల్చడంలేదు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న ఒవైసీ ఫాతిమా కాలేజీపై క్లారిటీ ఇచ్చిన హైడ్రా..పేద ముస్లిం మహిళల కోసం ఎలాంటి ఫీజులు లేకుండా ఈ సంస్థను నిర్వహిస్తున్నారని, 10 వేల మందికి పైగా విద్యార్థులు ఈ సంస్థలో చదువుతున్నారని పేర్కొన్న హైడ్రా..పేదల కోసం పనిచేస్తున్న కాలేజీ కాబట్టి మానవీయ కోణంలో ఆలోచించి ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నామని పేర్కొన్న హైడ్రా ...పేద ముస్లిం మహిళల కోసం ఎలాంటి ఫీజులు లేకుండా ఈ సంస్థను నిర్వహిస్తున్నారని,10 వేల మందికి పైగా విద్యార్థులు ఈ సంస్థలో చదువుతున్నారనిపేర్కొన్న హైడ్రా పేదల కోసం పనిచేస్తున్న కాలేజీ కాబట్టి మానవీయ కోణంలో ఆలోచించి ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నామని పేర్కొన్న హైడ్రా ...

# రహదారిపై భారీ అక్రమ సెల్లార్ నిర్మాణం..

**ఫిర్యాదులు చేసిన పట్టించుకోని కాప్రాసర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు..**

**రాజకీయ నాయకుల అండదండలంటూ తప్పించుకునే వైనం..**

**రహదారిపై కమర్షియల్ నిర్మాణం కోసమే సెల్లార్ తవ్వకాలు..**



**ప్రజావినికిడి,(నాచారం):**

కాప్రా సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నాచారం డివిజన్ నందు రాజకీయ నాయకుల అండదండలతో ఓ భారీ అక్రమ సెల్లార్ నిర్మాణం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. హెచ్ఎంటి నగర్ కమాన్ ఎదురుగా రహదారిపై భారీ సెల్లార్ తో కూడిన కమర్షియల్ అక్రమ నిర్మాణం జరుగుతుంటే కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముందుగానే అధికారులు అక్రమ నిర్మాణదారులతో అంతర్గత ఒప్పందాలు చేసుకోవడంతో ఈ భారీ అక్రమ నిర్మాణం దాదాపు 500 గజాల పైనే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి నాచారం రహదారి 200 ఫీట్ల రోడ్డు విస్తరణ ఉంది దానిని పక్కకు పెట్టి అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు చైన్ మెన్ సహకరించడంతో సెట్ బ్యాక్ లేకుండా రహదారిపైనే నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ భారీ అక్రమ నిర్మాణం వెనక రాజకీయ నాయకుల హస్తం ఉందని అధికారులు రాజకీయ నాయకుల పేరు చెప్పి మామూళ్ళు తీసుకొని పబ్బం గడుపుతున్నారని ఈ అక్రమ నిర్మాణంపై ఎల్బీనగర్ జోనల్ సిపి శ్రీనివాస్ హస్తము ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికోడుతూ నాచారం రహదారిపై ఓ భారీ అక్రమ నిర్మాణం జరగడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. అసలే వచ్చేది వర్షాకాలం దానికి తోడు అక్రమ సెల్లార్ దానితో ఏం చేయని పరిస్థితి అని అధికారులు ఫిర్యాదులు చేసిన అసలు పట్టించుకోవడంలేదని అధికారులు అవినీతి చేయడానికి టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారా.? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.వెంటనే ఈ అక్రమ సెల్లార్ నిర్మాణమును అడ్డుకోవాలని సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ప్రతిపక్ష నాయకులు హెచ్చరిస్తున్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# నిజాలు నిర్భయంగా రాయండి.. అండగా ఉంటాం..

- ◆జర్నలిస్టులకు పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల భరోసా..
- ◆ వాడిగా వేడిగా ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ రౌండ్ టేబుల్ సమావేశం..
- ◆మీడియా స్వేచ్ఛను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ◆ ప్రజాస్వామ్యబద్ధంగా ఉండండి:మాజీ ఎమ్మెల్యే బక్కని
- ◆మీడియా జోలికి వస్తే ఊరుకోం: బిజెపి నేత అందె బాబయ్య..
- ◆మీడియాతోనే రాజకీయాలకు భవిష్యత్తు: పివిఆర్
- ◆ హాజరైన వివిధ పార్టీలు,సంఘాల నాయకులు, జర్నలిస్టులు
- ◆షాద్ నగర్ లో "ఫెడరేషన్" రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**స్వాతంత్ర సమరం నుంచి నేటిదాకా సమాజం కోసం నిస్వార్ధంగా పోరాడే జర్నలిస్టులకు అండగా ఉంటాం.. వారి స్వేచ్ఛకు ఎవరైనా అడ్డువస్తే చూస్తూ ఊరుకోం..మీ పని మీరు చేయండి..మీ వెంట మేమున్నాం.. అంటూ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు భరోసా ఇచ్చారు.షాద్ నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్ లో గల సాయిరాజా ఫంక్షన్ హాల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో "ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ" అనే అంశం మీద రౌండ్ టేబుల్ సమావేశం గురువారం జరిగింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, బిజెపి రాష్ట్ర నాయకులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు,స్టూడెంట్ ఆర్గనైజేషన్,కాంగ్రెస్ టిడిపి బిజెపి సిపిఎం సిపిఐ తదితర పార్టీల నాయకులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం వాడి వేడిగా కొనసాగింది.

### పత్రికలతోనే దేశానికి మనగడ

**: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

నాటి స్వాతంత్ర సమరంలో మహనీయులతోపాటు అక్షర పోరాటం చేసి స్వరాజ్య సాధనలో పత్రికలు ఎంతో కృషి చేశాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.ఆ తర్వాతనే రాజ్యాంగం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు వచ్చాయని, పత్రికలను నాల్గవ స్తంభంగా గుర్తించడమే కాకుండా పూర్తిస్థాయి స్వేచ్ఛను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం విలువలకు తిలోదకాలు ఇచ్చి జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించింది అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో పత్రికకు కూడా ఎన్నో హక్కులు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఒక్కో పార్టీకి ఒక్కో సిద్ధాంతం ఉంటుందని ఆ సిద్ధాంతం ప్రకారం అవి ముందుకు సాగుతాయని, పత్రికలు మాత్రం మంచిని ప్రోత్సహిస్తూ, చెడును విమర్శిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తాయని, నాయకులను నిజాయితీగా ముందుకు నడిపిస్తాయని అభిప్రాయపడ్డారు. కొందరు వ్యక్తుల నియంతృత్వ పోకడలను ఆయా పార్టీలకు అంటగట్టడం సమంజసం కాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ పత్రికలే అండగా నిలిచి ఉద్యమాన్ని ఉధృతం చేశాయని గుర్తు చేశారు.పత్రికల కృషితో ఆవిష్కరించిన తెలంగాణలో పదవులు అనుభవిస్తూ పత్రికా ప్రతినిధులపైనే దాడి చేయడం, వీధి రౌడీల తరహాలో వ్యవహరించడం సరికాదని అన్నారు. సమాజంలో జరుగుతున్న నిజాలని చెప్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. చట్టసభల్లోను ప్రజాస్వామ్య పోకడలకు విరుద్ధంగా వ్యవహరించడం వారికి అలవాటే అన్నారు. తప్పులు చేస్తే మీడియా చేతులు కట్టుకొని కూర్చోదని, కచ్చితంగా ప్రశ్నిస్తుందని అన్నారు. అయితే మీడియాలో కూడా కొందరు విచ్చలవిడితనంతో ముందుకు సాగడం పలు సందర్భాలలో వివాదాలకు కారణమవుతుందన్నారు. దీనిని కూడా మీడియా ప్రతినిధులు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులు వాస్తవాలు రాయండి.. మీ స్వేచ్ఛకు ఎవరు అడ్డు వచ్చినా వారిని అడ్డుకొని తీరుతాం.. అని హామీ ఇచ్చారు. నా వరకు నేను నా వల్ల తప్పు జరిగితే తప్పకుండా వెలుగులోకి తేవాలని మీడియా ప్రతినిధులకు చెపుతుంటానని అన్నారు. రాజకీయంలో ఉన్నప్పుడు నిజాలని ఎదుర్కొనే ధైర్యం కూడా ఉండాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నిరంతరం వార్తలు అందించే జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

### పాపభీతి లేదు.. పాపాలకు అంతే లేదు..

**మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు**

తాను ఎమ్మెల్యే గా పనిచేసిన కాలంలో మనుషుల్లో, నాయకుల్లో పాపభీతి ఉండేదని ప్రస్తుతం అది ఎక్కడ కనిపించడం లేదని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కనీ నర్సింలు అన్నారు.రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం హయాంలో పత్రికా స్వేచ్ఛకు ఎంతో విలువ ఉండేదని,పత్రికలు ఏవైనా వార్తలు రాస్తే వెంటనే స్పందించి పరిష్కారం వైపు ముందడుగు వేసే వాళ్ళమని అన్నారు. ఇప్పుడు పత్రికలు వార్తలు రాస్తే దాడులు చేసే సంస్కృతి పెరిగిందని,ఇది సరి కాదని ఆయన హితువు చెప్పారు. బతకడానికి ఎంత అవసరమో అంతే సంపాదించాలని, అత్యాశ వలన ఇలాంటి నేరపురిత ఆలోచనలు వస్తాయని అన్నారు.ప్రజాస్వామ్య దేశంలో ఉండి స్వేచ్ఛ కోసం వెతకాల్సి రావడం బాధాకరమన్నారు. జర్నలిస్టులు కూడా స్వేచ్ఛను సక్రమంగా ఉపయోగించుకోవాలని,దుర్వినియోగం చేయకూడదని హితువు చెప్పారు. మనం సమాజానికి మంచి చేసేందుకు మన వృత్తి ద్వారా ముందుకు వెళ్తే ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వం ధరణి ద్వారా తీసేసిన కాస్తును తిరిగి రూపొందించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్తున్నానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో అన్నారు.పత్రికా వ్యవస్థలో పనిచేసే వారికి నిరంతరం అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

### వేడెక్కిన సమావేశం..

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర సహకార సంస్థల మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్ మాట్లాడుతూ, ఆంధ్రజ్యోతి పత్రిక పేరు తెలంగాణలో ఎందుకు మార్చలేదని విమర్శలు చేశారు.వ్యక్తిత్వ అనడం జరుగుతుందని ఆంధ్రజ్యోతి కథనాలపై మండిపడ్డారు.దీనిపై జర్నలిస్టు నాయకుడు కెపి కౌంటర్ ఇచ్చారు. ఏ పత్రిక ఏ పేరు పెట్టుకుంటే మీకు అభ్యంతరం ఎందుకని వారికి స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు.పత్రిక యాజమాన్యాలను వ్యక్తిగతంగా టార్గెట్ చేయకూడదని చెప్పారు.అదేవిధంగా సిఐటియు నాయకుడు ఎన్.రాజు మాట్లాడుతూ,పత్రికా స్వేచ్ఛను ప్రధాన మోదీ అడ్డుకున్నారంటూ మాట్లాడడంతో అక్కడున్న బిజెపి నాయకులు సుధాకరప్ప అభ్యంతరం వ్యక్తం చేశారు.అదే విధంగా కాంగ్రెస్ నాయకుడు రఘు,కార్మిక నేత పినపాక ప్రభాకర్ మధ్య కాసేపు స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. అక్కడక్కడ ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పటికీ పూర్తిస్థాయిలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగడం విశేషం..

## గచ్చిబౌలి మహిళ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ సోదాలు.

**మహిళా పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్ఐ వేణు గోపాల్..**
**లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వేణుగోపాల్..**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఓ కుటుంబ కలహాల నేపథ్యంలో లంచం డిమాండ్ చేసిన ఎస్ఐ వేణు గోపాల్..25వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ ఏ సి బి అధికారులకు పట్టుబడ్డ ఎస్ఐ వేణు గోపాల్..ఈ మధ్య ప్రమోషన్ లో భాగంగా ఎస్ఐ గా బాధ్యతలు తీసుకున్న వేణు గోపాల్...

## సాయి బాబా ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**గురువారం రోజు గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్వైదేహి నగర్ కాలనీలోని సాయిస్థలి శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం నందు శ్రీ షిర్డీ సాయి బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ లోని షిర్డీ సాయి బాబా దేవాలయం చైతన్య పురి డివిజన్ శ్రీ వెంకట సాయి నగర్ కాలనీలోని సాయిబాబా దేవాలయంనాగోల్ డివిజన్ జైపురి కాలనీ సాయిబాబా దేవాలయం బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీ గాయత్రి నగర్ బ్యాంకు కాలనీ నందు గల సాయిబాబా దేవాలయం లో బాబా వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.

## ఘనంగా గురపౌర్ణమి వేడుకలు

**పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు..**



**ప్రజావినికిడి,(నాగోల్):**గురు పూర్ణిమ సందర్భంగా నాగోల్ లోని జై పూరి కాలనీ లో గల సాయి బాబా దేవాలయం లో జరిగిన గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొని అభిషేకం అదేవిధంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఐవిఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ,ఆ సాయి నాధుని ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలను వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంజిత్,రాములు,సోమయ్య,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో

**ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
గురుపౌర్ణమి సందర్భంగా 6 వార్డు సాయిబాబా కాలనీ సాయి బాబా దేవాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో కలసి చీరలు ను పంపిణీ చేశారు. పూజానంతరం ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ సద్గురువుల ఆశీస్సులు తీసుకొని, అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,శేష సాయి దేవాలయం చైర్మన్ డాక్టర్ విజయకుమార్ సభ్యులు కమ్మదనం సుధాకర్ ఈగ వెంకట్రామిరెడ్డి నేతలు చెంది తిరుపతిరెడ్డి అగ్గనూర్ బస్వం, కుమార్ గౌడ్ ,శ్రీశైలం గౌడ్ రఘు మారెడ్డి,నల్లమోని శ్రీధర్,మంగ అశోక్,నీరటి వాసు తదితరులు పాల్గొన్నారు.





## గురువును దేవుని కన్నా మిన్నగా పూజించడం..మన సమాజ సాంప్రదాయం..

**సంస్కార భారతి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సమితి ఆధ్వర్యం లో ఘనంగా గురు పూజోత్సవ కార్యక్రమం నిర్వహణ..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సమాజంలో గురువును దేవునికన్నా మిన్నగా భావించి పూజించడం మన సాంప్రదాయమని విద్యా బుద్ధులు నేర్పించి అజ్ఞానమనే చీకటిని తొలగించి విజ్ఞాన జ్యోతులను వెలిగించి మనిషి జీవితం ఆనందంగా సాగుటకు కావలసిన జీవన నైపుణ్యాలను జ్ఞానమార్గాన్ని బోధించే గురువులకు భక్తితో పూజించి వారి ఆశీస్సులను పొందే రోజే గురు పూర్ణిమ అని సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు టీ.వీ.రంగయ్య అన్నారు.వ్యాసుని జన్మ దినోత్సవమైన గురుపూర్ణిమనాడు సంస్కార భారతి ప్రతి సంవత్సరం నటరాజ పూజా దినోత్సవంగా ఆనవాయితీ గా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా విద్యా గురువులు, నాట్య గురువులు ,సంగీత, సాహిత్య గురువులను కొద్దిమందినిని ఎంపికచేసి వారి ఇంటిదగ్గరనే వారి శిష్యులు సంస్కార భారతి సభ్యులు కలిసి వారిని సత్కరించడం గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని సంస్థ. గౌరవాధ్యక్షులు కే.రంగనాథంగారన్నారు అందులో భాగంగా గత పది స్వత్సరాలుగా షాద్ నగర్ లో కూచిపూడి నృత్య శిక్షకురాలిగా ఎంతో మంది చిన్నారులకు నృత్యశిక్షణ నిచ్చి పలు ప్రదర్శనలు చేయిస్తూ, సాంప్రదాయ కళలకు జీవం పోస్తున్న శ్రీమతి.ఆర్.కె.రంజు ప్రవీణ,షాద్ నగర్ ని , అలాగే గత పది సంవత్సరాలుగా చిన్నారులకు మరియు సంగీతం పై మక్కువ గలిగిన పెద్దలకు సాంప్రదాయ సంగీతంలో శిక్షణను ఇస్తూ పలు సంగీత విభావరిలలో పాల్గొంటూ పాల్గొన చేయిస్తూ సాంప్రదాయ సంగీతానికి జీవం పోస్తూ ముందు తరాలకు అందిస్తున్న కాకమోని సురేంద్ర, షాద్ నగర్ ని,అలాగే కొన్ని సంవత్సరాలుగా వేలాది మందికి యోగాలో శిక్షణ ఇస్తూ ఎంతో మంది శిష్యులను ప్రశిష్యులను తయారు చేసి నిత్యం యోగా తరగతులు నిర్వహిస్తున్న సీనియర్ యోగా గురువు పానుగంటి శశిధర్,షాద్ నగర్ ని వారి వారి ఇండ్ల దగ్గరకు వెళ్లి సంస్కార భారతి సభ్యులు ,వారి శిష్యులు కలిసి ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలు అందించి గౌరవ సత్కారం అందించడం జరిగింది. కార్య క్రమాన్ని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ శివ మాస్టర్ సంస్కార భారతి రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ డాక్టర్ కే.రంగనాథం,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,సింగారం శ్రీనివాస్,సభ్యులు లింగం గౌడ్,లక్ష్మీ, చిన్నారులు వర్షిణి. యశ్విత,వారి వారి శిష్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# మళ్లీ థియేటర్లలోకి 'బాహుబలి'...

## రెండు భాగాలు కలిపి ఒకే సినిమాగా విడుదల

భారతీయ సినిమా చరిత్రలో ఒక సంచలనం సృష్టించిన 'బాహుబలి' చిత్రం మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా, రెండు భాగాలను కలిపి ఒకే చిత్రంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఈ సంయుక్త భాగాన్ని ఈ ఏడాది అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి వెల్లడించారు.
ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని దర్శకుడు రాజమౌళి, కథానాయకుడు ప్రభాస్ సోషల్ మీడియాలో తమ ఆనందాన్ని పంచుకున్నారు. "పదేళ్ల క్రితం ఒక ప్రశ్న దేశాన్ని ఏకం చేసింది. ఇప్పుడు ఆ ప్రశ్న, సమాధానం రెండూ కలిసి ఒకే గ్రాండ్ ఎపిక్‌గా వస్తున్నాయి" అంటూ ప్రభాస్ పేర్కొన్నారు. ఎన్నో జ్ఞాపకాలు, అంతులేని స్ఫూర్తినిచ్చిన ఈ ప్రయాణం పదేళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని రాజమౌళి తెలిపారు.'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' చిత్రాలను కలిపి ఒకే సినిమాగా చూడాలన్న అభిమానుల కోరిక ఈ రీ-రిలీజ్‌తో నెరవేరనుంది.
ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు, సినీ ప్రియులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ద కాలం తర్వాత కూడా అదే ఆదరణతో 'బాహుబలి' మళ్లీ థియేటర్లలోకి రానుండటం విశేషం.

# పవన్ చేతుల్లో నా కూతురు.. నాకో వరం

## : 'హరిహర వీరమల్లు' దర్శకుడి ఎమోషనల్ పోస్ట్

పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ 'హరిహర వీరమల్లు' చిత్ర దర్శకుడు జ్యోతికృష్ణ భావోద్వేగానికి గురయ్యారు. ఓ అపురూపమైన ఫొటోను పంచుకుంటూ, అది తన హృదయానికి ఎంతో దగ్గరైందని తెలిపారు. ఆయన పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళితే, జ్యోతికృష్ణ తన తండ్రి, ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం, తన భార్యతో కలిసి పవన్ ను కలిశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలో పవన్ కల్యాణ్.. జ్యోతికృష్ణ కుమార్తె అహానాను ఎత్తుకుని కనిపించారు. తన కుమార్తె మొదటి పుట్టినరోజు సందర్భంగా ఈ ఫొటోను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "నా హృదయానికి ఎప్పటికీ దగ్గరగా ఉండే ఫొటో ఇది. కేవలం వృత్తిపరమైన జ్ఞాపకం మాత్రమే కాదు, జీవితకాలం గుర్తుంచుకునేది" అని రాసుకొచ్చారు.పవన్ పై తనకున్న గౌరవాన్ని వివరిస్తూ, "ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి పక్కన 'హరిహర వీరమల్లు' దర్శకుడిగా నిల్చోవడం ఇప్పటికీ నమ్మశక్యంగా లేదు. సినిమా గొప్పతనాన్ని, దాని పట్ల చూపించాల్సిన నిబద్ధతను తెలిపి, నాలో స్ఫూర్తి నింపిన వ్యక్తి ఆయన. ఈ ఫొటోలో నా కుటుంబం ఉంది. పవన్ గారి చేతుల్లో నా కుమార్తె అహానా ఉంది. కొన్ని ఫొటోలు కథలుగా మారతాయి. కానీ ఇది నాకు వరం లాంటిది" అని జ్యోతికృష్ణ పేర్కొన్నారు.ప్రముఖ దర్శకుడు క్రిష్ మధ్యలో వదిలివెళ్లిన 'హరిహర వీరమల్లు' ప్రాజెక్ట్‌ను, తన తండ్రి ఏఎం రత్నం కోరిక మేరకు జ్యోతికృష్ణ పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఏఎం రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## భారీ పోరాటాల చిత్రీకరణలో..

# నాని'ది పారడైజ్'.

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ది పారడైజ్'.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్‌బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరో%-%సారి చేతులు కలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఆర్ఎఫ్‌సిలో జరుగుతోంది. స్పెషల్ గా వేసిన మాసీవ్ సెట్ లో ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ సూపర్‌విజన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు.ఈ యాక్షన్ సీక్వెన్స్ కోసం రియల్ సతీష్ మాస్టర్‌తో పాటు ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో హైలెట్ గా ఉండనుంది. 'ది పారడైజ్' గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్‌తో కలిసి 8 భాషలలో విడుదల కానుంది. మార్చి 26, 2026న 'ది పారడైజ్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.





# ధనుష్ సినిమా నుంచి పూజా ఔట్!

ఒకప్పుడు వరుస విజయాలతో సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా వెలుగొందిన పూజా హెగ్డేకు ఈమధ్య కాలం కలిసి రావడం లేదు. వరుస ఫ్లాపుల కారణంగా ఆమె కెరీర్ కాస్త నెమ్మదించింది. ఈ ప్రభావం తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ ఆఫర్‌పై పడింది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన నటించే అవకాశాన్ని పూజా హెగ్డే కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆమె స్థానంలో ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న మలయాళ బ్యూటీ మమితా బైజును ఎంపిక చేసినట్లు సమాచారం.
సినీ పరిశ్రమలో విజయాలు, అపజయాలు కెరీర్‌ను ఎంతగా ప్రభావితం చేస్తాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. గతంలో పూజా హెగ్డే దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ స్టార్ హీరోయిన్‌గా భారీ రెమ్యునరేషన్ అందుకున్నారు. అయితే 'రాధే శ్యామ్', 'బీస్ట్', 'ఆచార్య' నుంచి ఇటీవల వచ్చిన 'రెట్రో' వరకు ఆమె నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఆమె క్రేజ్ కొంతమేర తగ్గింది.ఈ నేపథ్యంలోనే ధనుష్ హీరోగా దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కించనున్న కొత్త సినిమా కోసం మొదట పూజా హెగ్డేని అనుకున్నారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఆమెను పక్కనపెట్టి, 'ప్రేమలు' సినిమాతో సెన్సేషన్ అయిన మమితా బైజును ఫైనల్ చేశారని కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మమితా.. దళపతి విజయ్, సూర్య వంటి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇప్పుడు ధనుష్ సినిమాలో ఛాన్స్ రావడంతో ఆమె కెరీర్ దూసుకుపోవడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు.అయితే ఈ ఒక్క ఆఫర్ చేజారినప్పటికీ, పూజా హెగ్డే చేతిలో ప్రస్తుతం పెద్ద ప్రాజెక్టులే ఉన్నాయి. ఆమె రజనీకాంత్, విజయ్, లారెన్స్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ బిజీగానే ఉన్నారు.

# టాలీవుడ్‌లో కలకలం.. విజయ్ దేవరకొండ, రానా సహా 29 మంది సెలబ్రిటీలకు ఈడీ



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఏకంగా 29 మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంపెనీలపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసులు నమోదు చేసింది. ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల వంటి వారి పేర్లు ఈ జాబితాలో ఉండటం టాలీవుడ్‌లో కలకలం రేపుతోంది.
గతంలో సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ ఈ దర్యాప్తును చేపట్టింది. ఈ సెలబ్రిటీలు భారీ మొత్తంలో పారితోషికాలు తీసుకుని, నిషేధిత బెట్టింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారన్నది ప్రధాన ఆరోపణ. వీరి ప్రచారం కారణంగా ఎంతోమంది యువత ఈ యాప్‌ల బారిన పడి, ఆర్థికంగా చితికిపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారని పోలీసుల ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.
ఈ కేసులో యాంకర్లు శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, సిరి హనుమంతుతో పాటు పలువురు బుల్లితెర నటులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లను కూడా చేర్చారు. తెలంగాణ గేమింగ్ చట్టం, ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయగా, ఇప్పుడు ఈడీ దర్యాప్తుతో ఈ కేసు మరింత తీవ్రరూపం దాల్చింది. త్వరలోనే వీరందరినీ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ప్రివ్యూ వేళ బ్రెయిన్ స్ట్రోక్..

# 'బ్రహ్మాండ' దర్శకుడి మృతి

టాలీవుడ్ లో విషాదం చోటు చేసుకుంది. నాలుగు రోజుల క్రితం తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గు కథ నేపథ్యంలో తీసిన 'బ్రహ్మాండం' మూవీ ప్రివ్యూ హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో నిర్వహించటం తెలిసిందే. సీనియర్ నటి ఆమని ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ ప్రివ్యూను చూస్తుండగా.. ఈ మూవీ డైరెక్టర్ సంద్రు నగేష్ అలియాస్ రాంబాబుకు బ్రెయిన్ స్ట్రోక్ రావటం తెలిసిందే. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కుప్పకూలిపోయిన 47 ఏళ్ల రాంబాబును హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. తొలుత అపోలో ఆసుపత్రికి తర్వాత నిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం అర్ధరాత్రి వేళలో కన్నుమూశారు. ఆయనకు భార్య సరిత ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మెదక్ జిల్లా శివ్వం పేట మండలం అల్లీపూర్ నివాసి. ఆయన అంత్యక్రియల్ని బుధవారం పూర్తి చేశారు. సుదీర్ఘ సినీ కెరీర్ రాంబాబు సొంతం. దాదాపు 150 సినిమాలు.. 60 సీరియళ్లకు సహాయ దర్శకుడిగా వ్యవహరించిన ఆయన.. కొన్ని సినిమాలకు దర్శకుడిగా పని చేశారు.తన తాజా సినిమా ప్రివ్యూ వేళ.. బ్రెయిన్ స్ట్రోక్ కు గురి కావటం.. చికిత్స పొందుతూ కన్నుమూయటం సినీ వర్గాల్ని షాక్ కు గురి చేసింది. అదే సమయంలో సుదీర్ఘ కెరీర్ ఉన్న ఇండస్ట్రీకి చెందిన వ్యక్తి.. చికిత్స కోసం అపోలో నుంచి నిమ్స్ కు తరలి వెళ్లటాన్ని పలువురు తప్పుపడుతున్నారు. ఇంత పెద్ద ఇండస్ట్రీ ఉన్నప్పటికీ.. రాంబాబుకు అండగా నిలిస్తే ఏమయ్యేదన్న మాట వినిపిస్తోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613